సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మానవ మనుగడకు జీవ వైవిధ్యమే ఆధారం

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 7 : మానవ మనుగడకు ప్రకృతి ఇచ్చిన జీవ వైవిధ్యమే ఆధారమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సర్పంచులకు జీవ వైవిధ్య కమిటీల పాత్రపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మనం ప్రకృతిని కాపాడితేనే అది మనల్ని కాపాడుతుందని చెప్పారు. కార్యక్రమంలో జీవ వైవిధ్య సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శిల్పిశర్మ, జడ్పీ సీఈఓ సీహెచ్ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.

నిరుద్యోగులకు దేవాలయాలు గ్రంథాలయాలు

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్‌గౌడ్

భువనగిరి అర్బన్, అక్టోబర్ 7: గ్రంథాలయాలు నిరుద్యోగులకు దేవాలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో పుస్తకాలను చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన 13 మందిని శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, జేవైజీ ఫౌండేషన్ అధ్యక్షుడు జడల యశీల్‌గౌడ్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్థిని సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

● 444 మందికి డబుల్ బెడ్రూం మంజూరు పత్రాల అందజేత

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 7 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని మాసుకుంట సమీపంలో ఏకే ప్యాలెస్‌లో 444 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. డబుల్ బెడ్రూం లబ్ధిదారుల కండ్లల్లో రెట్టింపు ఆనందం వెల్లువిరుస్తుందన్నారు. నిరుపేదల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికే ఇండ్లను మంజూరు చేశామన్నారు. మూడోసారి ప్రజలు ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో భువనగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : మార్కండేయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కేసీఆర్ సార్ మా దేవుడు

ఎన్నో కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు ఇండ్లను కట్టించి ఇచ్చిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్. ఇలాంటి ముఖ్యమంత్రి ఎక్కడా లేడు. ప్రజలను కన్న బిడ్డల్లా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడు. కేసీఆర్ సారే మాకు దేవుడు. ఆయన వెంట కడదాకా ఉంటాము.

– సల్ల నాగరాణి, సంజీవనగర్, భువనగిరి

చెప్పలేనంత ఆనందంగా ఉంది

సొంతిల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాం. నిరుపేద కుటుంబానికి చెందిన మాకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం కేటాయించింది. సొంతింటిలో ఉంటామని ఎన్నడూ అనుకోలేదు. మా కల సాకారమైనందుకు చెప్పలేనంత సంతోషంగా ఉంది.

– సిలువేరు మహేశ్వరి, భువనగిరి

కులవృత్తులకు అండగా సీఎం కేసీఆర్

భువనగిరి అర్బన్ : రాష్ట్రంలోని కులవృత్తుల కుటుంబాలకు అండగా సీఎం కేసీఆర్ ఉన్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలో రూ.50 లక్షలతో నిర్మించిన శ్రీ శివభక్త మార్కండేయ కమిటీ హాల్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేతలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి దిశలో తీసుకెళ్తుందన్నారు. అనంతరం పద్మశాలీ సంఘం నాయకులు ఆయనను సన్మానించారు. అంతకు ముందు పట్టణ పరిధిలోని సింగన్నగూడెంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ గుండెగల్ల అంజమ్మాఎల్లయ్య, పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు బింగి భిక్షపతి, జిల్లా గౌరవాధ్యక్షుడు చుంచు నాగభూషణం, పట్టణ గౌరవాధ్యక్షుడు ఎలగందుల కాంతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్, కుమార్, అల్లెబాల్ లింగం, బింగి రాములు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ బుచ్చాలునాయక్

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

బీబీనగర్, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తున్నదని సర్పంచ్ బర్మావత్ బుచ్చాలునాయక్ అన్నారు. మండలంలోని పెద్దపలుగుతండాలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను శనివారం ఆయన యువకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, రమేశ్, శ్రీను, పాండు పాల్గొన్నారు.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

సత్యవతి(ఫైల్)

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 7 : భువనగిరి పట్టణ పరిధిలో శనివారం రైలు కింద పడి మహిళ ఆత్మహత్య చేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన నల్ల సత్యవతి(35)కి భువనగిరికి చెందిన రాఘవేందర్‌తో 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. 5 సంవత్సరాల క్రితం రాఘవేందర్ భార్య పిల్లలను వదిలి హైదరాబాద్‌లోని ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ అక్కడే ఉంటున్నాడు. సత్యవతి దివ్యాంగురాలు అయినప్పటికీ జాబ్ చేస్తూ పిల్లలను పోషిస్తున్నది. కుటుంబ భారం, ఆర్థిక ఇబ్బందులు పెరుగడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునేందుకు పట్టణ పరిధిలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లింది. ఈ క్రమంలో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది. సత్యవతి మృతితో ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

నేషనల్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డుకు మహేశ్వర్ ఎంపిక

మహేశ్వర్

భూదాన్‌పోచంపల్లి అక్టోబర్ 7: భూదాన్‌పోచంపల్లికి చెందిన ప్రముఖ కవి, అధ్యాపకుడు పాండాల మహేశ్వర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈనెల 15న వరంగల్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డు అందుకోనున్నట్లు ఆయన ఒక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డుపై ఎంపికపై అధ్యాపకులు, రచయితలు ఆయనను అభినందించారు.

శారాజీపేటలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బండ పద్మ

బతుకమ్మ చీరెల పంపిణీ

ఆలేరు రూరల్, అక్టోబర్ 7 : మండలంలోని శారాజీపేటలో మహిళలకు సర్పంచ్ బండ పద్మా పర్వతాలు శుక్రవారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంతి మహేందర్, వార్డు సభ్యులు పసుల సురేశ్, దూడల శ్రీధర్, స్వామి, క్రాంతి పాల్గొన్నారు.

నేడు భూదాన్‌పోచంపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల పర్యటన

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 7 : భూదాన్ పోచంపల్లిలో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

15 నుంచి డీటీఎఫ్ రజతోత్సవ మహా సభలు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 7 : ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న డీటీఎఫ్ విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహా సభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో మహా సభల గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బి.వి రావు, పి.వెంకటేశ్వర్లు, యోగానంద్, వెంకన్న, సింహాద్రి, వెంకట్, నాగయ్య పాల్గొన్నారు.

నల్లగొండ కళాభారతికి రూ.93 కోట్లు

నీలగిరి, అక్టోబర్ 7 : నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాభారతి(టౌన్‌హాల్) నిర్మాణానికి అవసరమైన రూ. 93 కోట్లను విడుదల చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 2న నల్లగొండ పట్టణ పర్యటనకు వచ్చిన మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి కళాభారతి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న టౌన్‌హాల్ శిథిలావస్థకు చేరింది. అయితే పోరాటాలతో పాటు కళలకు పుట్టినిల్లుగా ఉన్న నల్లగొండ జిల్లాలో కళాభారతి ఏర్పాటు అవసరాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం అత్యాధునిక సదుపాయాలతో కూడిన కళాభారతి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో పాటు నిధులు కూడా విడుదల కావడంతో జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కళాభారతి నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఆధునిక టెక్నాలజీతో, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఏడాదికాలంలో కళాభారతి నిర్మానం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు.

నిరుపేదల ఆత్మ గౌరవానికే డబుల్ బెడ్రూం ఇండ్లు

● ఎంపీపీ భిక్షం, జడ్పీటీసీ అనిత

పెన్‌పహాడ్, అక్టోబర్ 7 : నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకాలు తీసుకువచ్చినట్లు ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య తెలిపారు. శనివారం మండలంలోని చీదెళ్లలో నిర్మించిన 125 డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి లాటరీ పద్ధతిలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామంలో ఇంకా ఇండ్లు లేని పేదలు ఉంటే మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గృహలక్ష్మి పథకం ద్వారా ఆదుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సీతారామ్‌రెడ్డి, నాతాల జానకిరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

WANTED TRAINED TEACHERS

1) To take IIT & NEET Foundation/Olympiad classes from class VI to X in Mathematics, Physics, Chemistry, and Biology. **Remuneration :** Best in industry.
2) Trained Pre Primary, Primary & High School teachers for **Hindi, Telugu, Science, Social Studies, English, Art & Craft, and P.E.T.(Primary)**
3) **Dance and Vocal Music.**

Apply on or before **14th October, 2023** in person with Hand written application, mobile Number with latest Passport size Photograph along with all the Photostat copies of testimonials.
Mode of Selection: Written Test, Demo Class and Interview.

Correspondent :
THE NALGONDA PUBLIC SCHOOL
(Affiliated to CBSE, New Delhi)
6-2-907, Meerbagh Colony, Hyderabad Road, Nalgonda (T.S.)-508001.
Phone No. 08682 - 224784, Mobile No. 8309824107
Email: tnpsdes@gmail.com